క్లుప్తంగా

రాట ముహూర్తం



రాట ముహూర్తం చేస్తున్న ఆలయ ఈఓ శ్రీనివాసు తదితరులు

సీటీఆర్‌ఐ: గోదావరి గట్టున గల ఉమా మార్కండేయేశ్వరస్వామివారి పాంచాహ్నిక దివ్య కల్యాణ మహోత్సవం సందర్భంగా బుధ వారం రాట ముహూర్తం చేశారు. ఈ సం దర్భంగా ఆలయన ఈఓ ఆర్.శ్రీనివాసు మాట్లాడుతూ మార్చి 7 నుంచి ఐదు రోజుల పాటు స్వామి వారికి కల్యాణం, విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇన్నమూరి దీప్తు, ఆలయ ప్రధానార్చ కుడు నీలకంఠ శర్మ పాల్గొన్నారు.

వైభవంగా గొంతేలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ



కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పలూరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: వెంకటనగరం గ్రామంలో గొంతేలమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. వైఎ స్సార్ సీపీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఉప్పులూరి వీర వెంకట సత్యనారాయణ, అరుణ కుమారి దంపతుల చేతుల మీదుగా శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పులూరి రాము, మాచిన పెద సుబ్బారావు, నక్కా రాజబాబు, యాదల సతీష్ చంద్ర స్టాలిన్, పంతం కొండలరావు, నున్న కృ ష్ణ, కొల్లపు శ్రీను, దార సంజీవయ్య తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న అడపా శ్రీహరి

రాజమహేంద్రవరం సిటీ: క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టను న్నట్లు వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి అన్నారు. స్థానిక 41వ డివిజన్ ఇన్‌చార్జి ఎం.సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం లూథరగిరి, శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కుళాయిలు కావాలని ప్రజలు కోరారని, ఆ మేరకు తక్షణమే చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బాబ్జీ, దిన కరన్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసన

రాజమహేంద్రవరం సిటీ: ఏపీ జేఏసీ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని నగర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు నాయుడు, ప్రవీణ్ కుమార్, ఏపీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వేణుమాధవరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు నిరసన తెలిపారు.

ప్రత్యేక పూజలు

కడియం: దుళ్లలోని షిర్డీ సాయిబాబా ఆలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సాయినామ సంకీర్త నలు, 108 కలశాలతో అభిషేకం, లక్షపత్రి పూజ తదితర కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సినిమాలు



శ్యామల	లాల్‌సలామ్
సూర్యమినీ	ఈగల్
సూర్యప్యాలెస్	తేరా బాతోన్ మేరీ ఐసా
స్వామి	ఈగల్
శివజ్యోతి	అంబాజీపేట మ్యారేజీబ్యాండు
అనుశ్రీ	హనుమాన్
రాజా	ఈగల్
అశోక	ఈగల్
ఊర్వశి	యాత్ర-2
రంభ	ఈగల్
మేనక	నా సామిరంగ
అప్సర	గుంటూరు కారం
కుమారి	ట్రూ లవర్
నామవరం	
వీఎస్ మహల్	ఈగల్
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	యాత్ర-2
కడియం	
వెంకటసూర్య	ఈగల్

మురుగు సమస్యకు మోక్షం

- గడపగడపకూలో ప్రజల వినతి
- రూ.16 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

కడియం: ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పెడుతున్న మురుగు సమస్యకు మోక్షం లభించింది. డ్రైనేజీ నిర్మించడంతో ఆ గ్రామస్తులు సమస్య పరిష్కరమైంది. మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో ఒక టైన దుళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో డ్రైనేజీ ఉంది. గ్రామంలోని అత్యధిక భాగంలో జనా వాసాల నుంచి వచ్చే మురుగునీరు ఎస్సీపేటను ఆనుకుని ఉన్న మురుగు కాలువ ద్వారానే బయటకు వెళుతుంది. అయితే ఇక్కడ పక్కా డ్రైనేజీ లేకపోవ డంతో తరచూ పారిశుధ్యం సమస్యలు తలెత్తేవి. మిగిలిన గ్రామాల కంటే కాస్తంత పల్లపు ప్రాంతంలో ఎస్సీ కాలనీ ఉండడంతో వర్షాకాలంలో సమస్య మరింతగా పెరిగేది. ఎగువ నుంచి వచ్చే మురుగునీ రంతా ఇక్కడ పూడుకుపోయి ముందుకు కదలేది కాదు. పలు మార్లు యంత్రాల సాయంతో పూడిక తీసినప్పటికీ లాభం ఉండేది కాదు. కాలువలో ఎటువంటి అడ్డంకులు లేకుండా చెత్తను తొలగిం చడం పారిశుధ్య కార్మికులకు తలకుమించిన భారం గా ఉండేది. మురుగుకాలువ సమస్యను గురించి గత ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది.



జగన్ ప్రభుత్వం నిర్మించిన సీసీ డ్రైనేజీ



గతంలో అధ్వానంగా ఉన్న మురుగుకాలువ

చందన నాగేశ్వర్ చొరవతో..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడ పగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా దుళ్ల గ్రామంలో పర్యటించిన రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తదితర నాయకులకు ఈ డ్రైనేజీ సమస్యను స్థాని కులు వివరించారు. అపారిశుధ్య పరిస్థితులు, తద్వారా తలెత్తే అనారోగ్య సమస్యలపై మొర పెట్టు కున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి నిర్దేశించిన రూ.16 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సినిమాటోగ్రఫీ, పబ్లిక్‌రిలేషన్స్ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా డ్రైనేజీని ఇటీవలే ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా గ్రామ స్తులను వేధిస్తున్న మురుగు కాలువ సమస్య తీరిం ది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా సీఎం వైఎస్ జగన్ పాలనా సంస్క రణల్లో భాగంగా రెండు సచివాలయ భవనాలు, రెండు రైతు భరోసా కేంద్రాలు, రెండు వెల్నెస్ సెం టర్లను కూడా గ్రామంలో సిద్ధమయ్యాయి. వీటిలో పలు భవనాలను కూడా మంత్రి వేణు ఇటీవలే ప్రారంభించారు.

> **సమస్య తీరింది**
>
> మురుగుకాలువ సమస్యతో స్థానికులు ఏళ్ల తర బడి తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. వర్షాకా లంలో మరింత ఇబ్బందికంగా ఉండేది. పారి శుద్ధ్య సమస్యలు తలెత్తేవి. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో నిధులు కేటాయించి, డ్రైన్ నిర్మించడంతో స్థానికుల ఇబ్బందులు తీరాయి.
>
> – నన్నపు బ్రహ్మానందం, దుళ్ల

నగర అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ భరత్‌రామ్



వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీ భరత్‌రామ్

- ఎమ్మెల్యేగా గెలిపించండి
- ఎంపీ, సిటీ కోఆర్డినేటర్ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో చేసిన అభివృ ద్ధిని చూసి ఆశీర్వదించి, తనను ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఎంపీ, వైఎస్సార్ సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 44వ డివిజన్ మల్లికా ర్జున నగర్‌లో బుధవారం గుడ్ మార్నింగ్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. వీధి లైట్ల సమస్య ఉందని స్థానికులు చెప్పడంతో, పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో కానరాని అభివృద్ధి, సంక్షేమాన్ని... ఈ ఐదేళ్లలో జగనన్న నాయకత్వంలో చేసి చూపించామన్నారు. కార్యక్రమంలో మార్గి లక్ష్మి, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

9వ డివిజన్‌లో రూ.56 లక్షల అంచనాతో విద్యుత్ కాలనీ వినాయకుని గుడి వద్ద ఇంటర్నల్ సీసీ డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం ఎంపీ భరత్‌రామ్ శంకుస్థా పన చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్య లను రాజకీయాలతో ముడిపెట్టకుండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఎంపీగా ఈ 55 నెలల్లో నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేశా నన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎంసీ ఎస్‌ఈ జి.పాండు రంగారావు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో పూజలు

ఆర్యాపురంలో నూతనంగా నిర్మించిన అష్టభుజ లక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, మహా సంప్రోక్షణ తదితర విశేష కార్యక్రమాలను ఎం పీ భరత్‌రామ్, ఆయన సతీమణి మోనా చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గణపతిని మనస్ఫూర్తిగా నమ్మి శరణు కోరిన వారికి అన్నింటిలో విజయం సిద్ధిస్తుంద న్నారు. ఆలయం సమీపంలోని ఏబీ నాగేశ్వరరావు పార్కును అత్యద్భుతంగా సుందరీకరణ చేస్తామన్నారు.

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

నగరంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేప ట్టాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సత్యవేణి ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ హౌసింగ్, ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు ఎక్కువగా శానిటేషన్ సమస్యలపైనే ఫిర్యాదు చేస్తున్నారన్నారు. మెయిన్ రోడ్డుపై చెత్తా చెదారాలు తొలగించి శుభ్రం చేస్తున్నారని, కానీ వీధులు, సందులలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. డ్రైనేజీల్లో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని, ఫాగింగ్ మెషీన్లు నగరంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వెలుగుబందలోని ఇళ్ల నిర్మాణానికి సంబం ధించి కొందరు కాంట్రాక్టర్లు లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకుని పనులు పూర్తి చేయకుండా కాల యాపన చేస్తున్నారని హౌసింగ్ ఈఈ రాజ్‌కు మార్‌కు ఎంపీ భరత్‌రామ్ తెలిపారు. సుమారు 121 ఇళ్లు ఈ విధంగానే వివిధ రకాల దశల్లో నిలి చిపోయాయన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఆర్‌ఎంసీ ఎస్‌ఈ జి.పాండురంగారావు, హౌసింగ్ డీఈ డి.రాజ్‌కు మార్, ఎంహెచ్‌ఓ వినూత్న, హౌసింగ్ డీఈఈ కె.సూరిబాబు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అగ్రాసనం

పేదల సంక్షేమానికి సీఎం జగన్ అగ్రాసనం వేశారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 47వ వార్డు సిద్ధార్థ నగర్‌లో ఆరోగ్యశ్రీ కార్డులు, అలాగే కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాట్లాడుతూ చం ద్రబాబు పొరపాటున రాష్ట్రంలో అధికారంలోకి వస్తే.. సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలేవీ ఉండవన్నారు. జగనన్న సర్కార్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టోందన్నారు. మంచి చేసే జగన్ ప్రభుత్వాన్ని పది కాలాల పాటు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల దేనన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయ కులు అజ్జరపు వాసు, బర్రే కొండబాబు, మానే దొరబాబు, గుడాల ఆదిలక్ష్మి, ఉల్లూరి రాజు పాల్గొన్నారు.

హాస్యనటుడు రాజబాబుకు నివాళి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రముఖ హాస్యనటుడు, నవ్వుల రారాజు రాజ బాబు 41వ వర్ధంతిని పురస్కరించుకుని బుధ వారం గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజబాబు తమ్ముడు బాబీ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రాజబాబు 750 చిత్రాల్లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఆయన భౌతికంగా మనకు దూరమై 41 సంవత్సరాలైనా, సినిమాల ద్వారా నవ్విస్తూనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో బాబు స్టూడియో అధినేత మునిని వెంకటేశ్వరరావు (బాబులు), రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, పట్నాయక్, కట్టా చంద్రరావు, కాశీ లక్ష్మీనా రాయణ (బాబీ), గణేష్ కుమార్ పాల్గొన్నారు.



రాజబాబు విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాబి తదితరులు

దేవరపల్లి మహిళా క్రికెట్ జట్టుకు అభినందన

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): ఆడుదాం ఆంధ్రా పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన దేవరపల్లి సచివాలయం–1 మహిళా క్రికెట్ జట్టు ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని కలెక్టర్ కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎస్.తేజ్ భరత్ అన్నారు. కెప్టెన్ చింతపల్లి కవిత నేతృత్వంలో ఆ జట్టు సభ్యులు బుధవారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకా రుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ముఖ్యమంత్రి జగన్ ఆడుదాం ఆంధ్ర పోటీలు నిర్వహించార న్నారు. మహిళలు సాధించిన విజయం ఎంతో సం తోషాన్ని కలిగించిందన్నారు. ఇందులో కోచ్‌ల కృ షి, శ్రమ అభినందనీయమన్నారు.



క్రికెట్ జట్టు సభ్యులతో కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్

విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది గురువులే



అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- నాణ్యమైన విద్యతోనే రాష్ట్ర పురోగతి
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కంబాలచెరువు: విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేది గురువులేనని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్య క్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాజానగరం నియోజ కవర్గం ఆధ్వర్యంలో బుధవారం ప్రకాశం నగర్ ధర్మచర కమ్యూనిటీ హాలులో అభినందన సత్కార సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచం లో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించిన ప్పుడే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. ఈ విషయాన్ని నమ్మిన సీఎం జగన్ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వాలు విద్యా సంవత్సరం ప్రారంభించిన ప్పుడు మాత్రమే విద్యావ్యవస్థపై సమీక్షలు నిర్వ హించేవని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వారం సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్‌లు నిర్వహిస్తూ విద్యా వ్యవస్థ పురో గతికి చర్యలు చేపడుతున్నారన్నారు. ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియే షన్‌కు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం డీఈవోలు ఎస్.అబ్ర హం, కె.వాసుదేవరావులను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వే శ్వరరెడ్డి, ప్రగతి స్కూల్ మురళి, ప్రతిభా స్కూల్ మూర్తి, జక్కంపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

కడియం: సరస్వతీ జయంతి, వసంత పంచమి మహాపర్వదినం సందర్భంగా కడియపులంక గ్రామ దేవత ముసలమ్మ ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఆలయం లో కొలువైన విద్యాలక్ష్మీ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవార్ల సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకుడు సంతోష్ శర్మ నేతృత్వంలో ఈ కార్య క్రమం జరిగింది. పూజకు అవసరమైన సామగ్రి, పలక, బలపం, పుస్తకం, పెన్ను మొదలైన వాటిని ఆలయ కమిటీ సమకూర్చింది.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న తల్లిదండ్రులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం సిటీ: గోదావరి రైల్వే స్టేష న్‌లో సుమారు 40 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మృ తి చెందాడని రాజమహేంద్రవరం జీఆర్పీ ఎస్సై మావుళ్లు బుధవారం తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. వివరాలకు 94910 03239 నంబర్‌ను సంప్రదిం చాలన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత

సీటీఆర్‌ఐ: తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల కనీస బాధ్యత అని కలెక్టర్ మాధవీలత అన్నారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే.. రంగం పేట గ్రామానికి చెందిన జుజ్జవరపు బంగారయ్య (84), లక్ష్మీకాంతం (76) దంపతులు తమ స్వార్జి తమైన ఇంటిలో ఉంటున్నారు. అయితే వారి కుమా రుడు ఆ దంపతులు ఇద్దరినీ ఇంటి నుంచి బయటకు గెంటేశాడు. ఏ దారీలేక వారిద్దరూ తమ చిన్న కుమార్తె వద్ద ఉండటానికి వెళితే, అక్కడకు వచ్చి భయాందోళ నకు గురి చేశాడు. దీంతో ఆ దంపతులు బుధవారం కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్ మాధవీలతకు తమ సమస్య విన్నవించారు. వారి బాధను విన్న కలెక్టర్ వెంటనే స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ, పోలీసులకు ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విష యంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించిం దన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2011 డిసెంబర్ 28న జీవో నంబర్ 49ను దానికి అనుగుణం గా విడుదల చేసిందన్నారు. దానిలో భాగంగా జిల్లా స్థాయి మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌తో పాటూ జిల్లా పోలీస్ అధికారులు కూడా సీనియర్ సిటిజన్ల కేసుల విచారణ, వాటి పురోగతిని పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.



వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ఇంటర్ సర్కిల్ టోర్నీ విజేతలకు సన్మానం



ట్రోఫీ సాధించిన విద్యుత్ ఉద్యోగులను సత్కరిస్తున్న సిబ్బంది

రాజమహేంద్రవరం సిటీ: ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్న మెంట్‌లో రాజమహేంద్రవరం సర్కిల్ సూపరింటెం డెంట్ టీవీఎస్ఎన్ మూర్తి సారథ్యంలో విజేతగా నిలి చిన జట్టుకు బుధవారం రాజమహేంద్రవరం సర్కిల్ విద్యుత్ సంస్థ కార్యాలయంలో సన్మానం చేశారు. ఏపీ ఈపీడీసీఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాజమహేంద్రవరం సర్కిల్ జనరల్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నక్క పల్లి శామ్యూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిం ది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికె ట్ టోర్నమెంట్‌లో వరుసగా మూడోసారి ఏపీ పవర్ సెక్టార్ ఇంటర్ సర్కిల్ విజేతగా నిలవడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా జట్టు క్రీడాకారులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీలు బలిజ శ్రీనివాస్, జూనియర్ అకౌంట్స్ ఈపీసర్ వీవీఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఎముకల సాంద్రత పరీక్షలు

రాజమహేంద్రవరం సిటీ: మానవత సేవాసంస్థ కేఎ స్ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో గురు వారం నగరంలో ఉచితంగా ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం నగర శాఖ అధ్యక్షుడు బూరగడ్డ మురళి, సెక్రటరీ కేవీవీ గాంధీ తెలిపారు. గోదావరి గట్టు చిన్న ఆంజ నేయ స్వామి ఆలయం సమీపంలోని కేఎస్ఆర్ ఆసుపత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒం టి గంట వరకూ నిర్వహిస్తున్న ఈ బీఎండీ పరీక్ష లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠ

కడియం: మండల కేంద్రమైన కడియంలోని మేకల దిబ్బ ప్రాంతంలో రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠాపన బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు, భక్తుల సాయంతో అన్నసమారాధన నిర్వహించారు. ప్రతి ష్ఠాపనను పురస్కరించుకుని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ కం దుల దుర్గేష్, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), ఆర్యాపురం బ్యాంకు చైర్‌పర్సన్ రామకృ ష్ణ తులసి తదితరులు స్వామివారిని దర్శించు కున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

విద్యా సంబంధ అంశాల్లో అలసత్వం వద్దు



ట్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఈవో వాసుదేవరావు

కంబాలచెరువు: విద్యా సంబంధ అంశాల్లో అల సత్వాన్ని సహించేది లేదని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) వాసుదేవరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గాంధీపురం – 2 నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా సంద ర్శించారు. విద్యార్థుల ట్యాబ్‌లను పరిశీలించారు. ట్యాబ్‌లు అప్‌డేట్‌గా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. టోఫెల్ పరీక్షల నిర్వహణ విషయంలో అలసత్వాన్ని గ్రహించి ఆగ్రహం వ్యక్తం చేశారు. టోఫెల్ పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్యాబ్‌లు కూడా అప్‌డేట్‌లో ఉండాలన్నారు. ఆయన వెంట రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈవీబీఎస్ నారాయణ, అర్బన్ రేంజ్ డీవై బి.దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు ఆర్.సన్యా సిరావు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విద్యాసంక్షేమ పథకాలు

కంబాలచెరువు: పాఠశాల విద్యాభివృద్ధిలో భాగంగా సమగ్ర శిక్ష చేపడుతున్న విద్యాసంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని జిల్లా సమగ్ర శిక్షా అద నపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి సూచిం చారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా ఏఎంవో డి.గౌరీశంకర్ అధ్యక్షతన సీఆ ర్‌ఎంటీలతో బుధవారం సమీక్షించారు. ముఖ్యఅ తిథిగా హాజరైన సుభాషిణి మాట్లాడుతూ తరగతి విద్యా బోధన తీరును పరిశీలించడంలోనూ, తరల్ కార్యక్రమాలు విజయవంతం చేయడంలోనూ సమ ష్టిగా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమగ్ర సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బం దిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏఎంవో గౌరీశంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. కాంప్లెక్స్ వారీగా నివేదికను చదివి, ప్రగతికి తీసుకోవాల్సిన జాగ్రత్త లను తెలిపారు. విద్యార్థుల సమగ్ర సమాచారం యుడైస్ నివేదిక తయారు చేయడంలో జాగ్రత్తలను సమగ్ర శిక్ష ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎం .నరసింహారెడ్డి, ఏపీవో సత్తిబాబు వివరించారు. అనంతరం సమగ్ర శిక్ష సీఆర్‌ఎంటీల తరఫున ఆ సం ఘ అధ్యక్షుడు ఎం.రఘునాథ్, ఉపాధ్యక్షుడు టి.ప్ర వీణ్, సీఆర్పీలు నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఏపీసీ సుభాషిణిని సత్కరించారు.